జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 19 | జూన్ | 2026 | పేజీలు : 7



## నీట్ (యూ జి ) పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS అమలు


- పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** జూన్ 21 తేదిన ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించే నీట్ (యూ జి ) –2026 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 7:15 గంటల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ –2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు,ర్యాలీలకు,మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు.పరీక్షసమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు

మిగతా 2 లో...

- ఇష్ట రాజ్యం ఫీల్డ్ అసిస్టెంట్ కి మండల అధికారులు అండ దండలు
- ఫీల్ అసిస్టెంట్ ఆధీనంలో రెండేళ్లుగా మూలుగుతున్న పని వివరాల రాళ్లు
- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు
- ఈజీఎస్ అధికారులకు కనిపించనట్లుగా నటించడం విశేషం..
- దొంగలకు తాళాలు ఇచ్చినట్లుగా ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి అక్రమాలు
- ఇష్టరాజ్యం ఫీల్డ్ అసిస్టెంట్ పై గ్రామంలో పెరుగుతున్న ఆరోపణలు
- ఇప్పటికైనా అధికారులు నిష్పక్ష పాతంగా విచారణ చేపడతారా..
- లేదా మరలా తూతు మంత్రంగా విచారణ నిర్వహించి కాపాడతారా చూడాలి.?




## ఫీల్డ్ అసిస్టెంట్ పై...
# తూతూ మంత్రంగా విచారణ

**బోనకల్, జూన్18(ప్రజాజ్యోతి):** ఫీల్డ్ అసిస్టెంట్ ఇష్ట రాజ్యం ఆధీనంలో రెండేళ్లుగా ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పని వివరాలను తెలిపే రాళ్లు మూలుగుతున్నాయి. ఉపాధి హామీ పథకానికి సంబంధించిన రాళ్ళను వినియోగించకుండా తన ఆధీనంలోనే ఉంచుకున్నాడు. ఉపాధి హామీ పని ప్రదేశాలకు వెళ్లే ప్రతి సమయంలో మండల అధికారులకు ఈ ఉపాధి హామీ పని వివరాల రాళ్లు నేరుగా కనిపిస్తున్న కనిపించనట్లే ఈజీఎస్ మండల అధికారులు నటించడం మరో విశేషం. మండల పరిధిలోని ఓ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నారని ఆ గ్రామం నుండి వస్తున్న విమర్శలు మండల అధికారులకు మాత్రం అవేమి కనిపించడం లేదు వినిపించడం లేదు. ఫీల్డ్ అసిస్టెంట్ ఇష్టారాజ్యం అనే కథనం ఈనెల 6వ తేదీన "ప్రజా జ్యోతి" దినపత్రికలో వచ్చింది. ఈ కథనంతో ఒక్కసారిగా ఈజీఎస్ ఏ పీ డి వరకు స్పందించారు. ఎంపీడీవో రురావత్ రమాదేవి విచారణ అధికారులుగా ఏపీవో బసవోజు కృష్ణ కుమారి, ఈసి బండి సత్యనారాయణ లను నియమించారు. దొంగలకు తాళాలు ఇచ్చిన చందంగా అవినీతి, అక్రమాలు

మిగతా 2 లో...

## లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి



- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం తప్పనిసరి
- వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు
- జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్ హాల్లో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు. పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని

మిగతా 2 లో...

## రూ.750 కోట్ల తో గోడౌన్ నిర్మాణాలు

- వ్యవసాయ ఉత్పత్తుల నిల్వలకు ఇబ్బందులు లేకుండా చేస్తాం
- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**నేలకొండపల్లి, జూన్ 18 ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో రూ.750 కోట్ల తో నూతనంగా గోడౌన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ లో గోడౌన్ లను గురువారం సందర్శించారు. పలు రీకార్డులను తనిఖీ చేశారు. స్టాక్ రికార్డుల ప్రకారం ఉందా లేదా అని క్షేత్ర స్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రాష్ట్ర వ్యాప్తంగా 50 కేంద్రాలలో 7.50 లక్షల మెట్రిక్ టన్నుల సామర్ధ్యం'కలిగిన గోడౌన్ లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. మరో 25 కేంద్రాలలో 2.50.లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్ ల నిర్మాణాలు త్వరలోనే

మిగతా 2 లో...

# పంటల సీజన్ మొదలైంది..
## మక్కల డబ్బులు ఎన్నడు.?

- మక్కల డబ్బుల కోసం ఎదురుచూస్తున్న రైతులు
- పెట్టుబడికి పైసలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు
- ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతుల ఖాతాలో మక్కలు డబ్బులు వేయాలి
- కోరుతున్న మండల రైతాంగం

**బోనకల్, జూన్ 18 (ప్రజా జ్యోతి) :** పంటల సీజన్ మొదలైంది. పెట్టుబడి కాలం ప్రారంభమైంది. రైతులు అమ్మిన మొక్కజొన్నల డబ్బులు ఇచ్చేది ఎన్నడు అంటూ మండలంలో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇంత వరకు ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో మండల వ్యాప్తంగా రైతులు తీవ్ర నిరాశతో ఎదురుచూస్తున్నారు. మొక్కజొన్న కొనుగోలు చేసి రెండు నెలలు కావస్తున్న ప్రభుత్వం ఇప్పటి వరకు రైతు ల ఖాతాల్లో

మిగతా 2 లో...



## రూ.750 కోట్ల తో గోడౌన్ నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి...)

చేపట్టనున్నట్లు తెలిపారు. ఏడాది లోపు 10 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్ లను నిర్మించి వినియోగంలోకి తీసుకవస్తానన్నారు. రాష్ట్రరాజదాని లో ప్రముఖ కంపెనీలకు ఈ–కామర్స్ గోడౌన్ లకు రూ.70 కోట్ల తో 23 ఎకరాలలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా వెంకటాయపాలెం లో మిర్చి కోల్డ్ స్టోరేజీ నిర్మాణం ను త్వరలోనే పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. 5 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 15 లక్షల టన్నుల వరకు సంస్థ నిర్మాణాలు చేపట్టేందుకు కార్యచరణ చేసినట్లు తెలిపారు. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ చేసుకునేందుకు సంస్థ గోడౌన్ లను నిర్మిస్తుందన్నారు. గోడౌన్ లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నీట్ (యూజి ) పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS అమలు

(మొదటి పేజీ తరువాయి...)

స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు.పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి

(మొదటి పేజీ తరువాయి...)

పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ లేఔట్ అనుమతులకు వచ్చిన 17 దరఖాస్తులను కమిటీ పరిశీలించిందని అన్నారు. లేఔట్ అనుమతులను మంజూరు చేసే సమయంలో తప్పనిసరిగా ఎటువంటి వాటర్ బాడి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు.లేఔట్ లో అప్రోచ్ రోడ్డు 18 మీటర్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని,ఎఫ్.టి.ఎల్,బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్,మండల సర్వేయర్, ఆర్డిఓ లు సంయుక్తంగా లేఔట్ దరఖాస్తును చుట్టు పక్కల సర్వే నెంబర్లను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు.లేఔట్ ప్రాంతం లో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని,నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని,మనం జారీ చేసిన అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్,ఎస్.డి.సి.సదానందం,ఇరిగేషన్ సిఇ ఎం.వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ.శ్రీనివాసా చారి, సుడా సిపిఓ రాజ్ కుమార్, మునిసిపల్ కమిషనర్లు,తహసీల్దార్లు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## యోగా జీవన విధానంలో ఒక భాగం కావాలి

- ఈనెల 13 నుంచి యోగా పై అవగాహన కార్యక్రమాలు



**పాలేరు ఆర్.సీ జూన్18 ప్రజా జ్యోతి** కూసుమంచి: యోగాను తమ రోజు వారీ జీవన విధానం లో ఒక భాగం కావాలని ప్రభుత్వ హోమియో వైద్యశాల వైద్యురాలు పోరిక జ్యోతి, యోగా శిక్షకురాలు మాధవి పేర్కొన్నారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక హోమియో వైద్యశాలలో గురువారం అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నుంచి అధికమించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఐ.రామకృష్ణ, వి.రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ పై తూతూ మంత్రంగా విచారణ

(మొదటి పేజీ తరువాయి...)

ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఇష్ట రాజ్యాన్ని విచారించకుండా ఆ ఫీల్డ్ అసిస్టెంట్ ను కాపాడుతున్న వారిని విచారణ అధికారులు గా నియమించటం విశేషం. విచారణ అధికారులు ఆరోపణలు వచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్ నిర్వాహకంపై విచారణ చేయకుండా కేవలం ప్రతిరోజు ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న వారిని విచారణ చేయటం మరో విశేషం. ఫీల్డ్ అసిస్టెంట్ ఇష్టారాజ్యంతో తన పొలంలో, తన చుట్టాల గ్రామంలో పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలను విచారణ చేయకపోవడం మరో విశేషం. ఫీల్డ్ అసిస్టెంట్ పొలంలో పని చేసిన వారిని కాకుండా ప్రతిరోజు ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న వారిని మాత్రమే విచారణ నిర్వహించి ముగించారు. ఈ విషయాలనే విచారణ నివేదికలో పొందుపరిచి ఉన్నతాధికారులకి విచారణ అధికారులు పంపించటం ఆ గ్రామంలో సంచలనం గా మారింది. ఇదే నా ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ చేయడం అంటూ ఆ గ్రామస్తులు అధికారులపై మండిపడుతున్నారు. ఈ తంతు ఈ విధంగా మారగా తాజాగా మరో అక్రమం వెలుగులోకి వచ్చింది. ఉపాధి హామీ పనులు చేసిన పని ప్రదేశంలో ఆ పనికి సంబంధించిన వివరాలను ఆ రాళ్లపై రాసి ఆ పని ప్రదేశంలో శాశ్వతంగా ఉండే విధంగా చేస్తారు. అటువంటి రాళ్లను ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న ఆ ఫీల్డ్ అసిస్టెంట్ రెండేళ్లుగా ఆ రాళ్ళను ఉపాధి హామీ పథకం పనులకు ఉపయోగించకుండా తన ఇంటి సమీపంలోనే బజారులో తన స్వాధీనంలో ఉంచుకున్నాడు. ఉపాధి హామీ పథకం పనులకు వినియోగించవలసిన ఆ రాళ్ళను వినియోగించకుండా తన సొంత పనులకు వాడుకునేందుకు తన స్వాధీనంలోనే ఉంచుకున్నారనే ఆరోపణలు ఆ గ్రామంలో బలంగా వినిపిస్తున్నాయి. ఈ రాళ్లు ఎవరవి అని ఆ గ్రామస్తులను ప్రశ్నిస్తే ఇంకెవరవి ఆ ఫీల్డ్ అసిస్టెంట్ వి అంటూ స్థానికులు స్థానికులు చెప్పడం విశేషం. ఆ ఫీల్డ్ అసిస్టెంట్ ఇష్ట రాజ్యానికి కారణం సంబంధిత మండల అధికారుల అండదండలేనని స్థానికులు బహిరంగంగానే అంటున్నారు. సంబంధిత మండల అధికారులు అండదండలు లేకపోతే రెండేళ్లుగా బహిరంగంగా ఉపాధి హామీ పథకానికి సంబంధించిన రాళ్లు తన స్వాధీనంలో తన ఇష్టారాజ్యంతో ఎవరు ఏమి చేయలేరంటూ ఆ ఫీల్డ్ అసిస్టెంట్ ఆధీనంలో ఎలా ఉంటాయంటూ స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా ఆ ఫీల్డ్ అసిస్టెంట్ ఇష్టారాజ్యం ఉపాధి హామీ లో అక్రమాలకు పాల్పడుతున్న చర్యలు తీసుకోవలసిన సంబంధిత అధికారులు ఆ ఫీల్డ్ అసిస్టెంట్ కు అండగా ఉంటున్నారనే ఆరోపణలు ఆ గ్రామంలో బలంగా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రశ్నించగా అదే పని తాము చేసి ఉన్నట్లయితే మాపై వెంటనే మండలాధికారులు చర్యలు తీసుకునే వారని అంటున్నారు. ఇదంతా స్థానిక అధికారుల అండదండలతోనే జరుగుతున్నాయంటూ మండలంలో జోరుగా చర్చించుకుంటున్నారు. అందుకు ఉదాహరణ జబ్బు ఒకటైతే వైద్యం మరొక లాగా విచారణ అధికారులు ఆ ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ తీరు ఉందని కూడా పలువురు ఈజీఎస్ సిబ్బంది అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత మండల అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ ఆధీనంలో ఉన్న రెండేళ్లుగా ఉపాధి హామీ పథకానికి సంబంధించిన రాళ్లపై నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకుంటారా లేక మరల తూతూ మంత్రంగా విచారణ నిర్వహించి కాపాడుతారా వేచి చూడాలి.?

## పంటల సీజన్ మొదలైంది.. మక్కల డబ్బులు ఎన్నడు.?

(మొదటి పేజీ తరువాయి...)



నగదు జమ చేయకపోవ డంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. మళ్లీ పంటల సాగు మొదలైంది. అయినా సరే కొనుగోలు చేసిన మొక్కజొన్న పైసలు ఇంతవరకు రాకపోవడంతో రైతులకు పెట్టుబడి చాలా ఇబ్బందికరంగా ఉన్నదంటూ మండల రైతులు ఆందోళన చెందుతున్నారు. మక్కల కొనుగోళ్ల కో సం మార్క్ ఫెడ్ కు బ్యాంక్ గ్యారంటీని ప్రభు త్వం ఇచ్చినప్పటికీ, రుణం విడుదల కాకపోవ డంతో రైతులకు చెల్లింపులు నిలిచిపోయాయి. బ్యాంకు రుణం విడుదల చేస్తే తప్ప రైతుల కు డబ్బుల చెల్లింపులు జరిగే అవకాశాలు లేవు. ప్రైవేటు మార్కెట్లో అమ్ముకున్నా ఇప్పటికే డ బ్బులు చేతికి వచ్చేవని, సాగు ఖర్చులకు ఉపయోగపడేవని రైతులు చెబుతున్నారు. ప్రైవే టును కాదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే అసలుకే మోసం వ చ్చిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నెలల తరబడి డబ్బుల కోసం ఎదురు చూడాల్సి రావడంతో మొక్కజొన్న రైతులు నానా ఇ బ్బందులు పడుతున్నారు. మక్కల డబ్బులు రాక పంటల సాగుకు పెట్టుబడి లేక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి కనిపిస్తుంది. మండల వ్యాప్తంగా రైతులు మొక్కజొన్న డబ్బులు కోసం ప్రభుత్వం వైపు ఎదురుచూస్తున్నారు. పైసలు రాక పెట్టుబడి కి డబ్బులు లేక ఆవేదన చెందుతున్నారు. పత్తి విత్తనాలు వేసే సీజన్ మొదలైంది. విత్తనాల కొనుగోలుకు పైసలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంకా ఎన్ని రోజులు మొక్కజొన్న పైసలు అంటూ ఆవేదనతో రైతులు ఉన్నారు. ఇకనైనా ప్రభుత్వం కనికరించి రైతులు అమ్మిన మొక్కజొన్న పైసలను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

- నాయకన్ గూడెం గ్రామ సర్పంచి పిలుపు




**పాలేరు ఆర్.సీ జూన్18 ప్రజాజ్యోతి:** కూసుమంచి మండల పరిధిలోని నాయకన్ గూడెం లోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించాలని నాయకున్ గూడెం గ్రామ సర్పంచ్ కంచరి సైదమ్మ కొండల్ పిలుపునిచ్చారు ప్రాథమిక పాఠశాల నాయకన్ గూడెం నందు విద్యార్థులకు ప్రభుత్వం చే ఉచితంగా అందించబడిన పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు విద్యార్థులకు అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అమ్మవడి వంటిదని, పైసా ఖర్చు లేకుండా ఆంగ్ల మాధ్యమంలో క్రమశిక్షణ కలిగిన విలువలతో కూడిన విద్య అందిస్తున్నారని కాబట్టి గ్రామ ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారోజు భీష్మాచారి, మాజీ సర్పంచ్ కంచర్ల వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు జహంగీర్ షరీఫ్, గ్రామ పెద్దలు కంచర్ల లక్ష్మారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చెట్ల ఉపేంద్ర ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పారుపల్లి స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు మండవ నర్సయ్య,, రమాదేవి,నాగేందర్ ప్రజలు పాల్గొన్నారు.

## కేటీఆర్ స్థాయికి తగ్గట్లుగా మాట్లాడాలి

- జిల్లాలో మంత్రులు చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే విమర్శలు



**నెలకొండపల్లి, జూన్ 18 ప్రజా జ్యోతి :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు కెటిఆర్ స్థాయికి దగ్గ మాటలు మాట్లాడాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు అన్నారు. ఖమ్మం జిల్లా, రూరల్ మండలంలో జరిగిన పార్టీ మీటింగ్ లో కెటిఆర్ చేసిన వాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి ఖమ్మం జిల్లా ను అభివృద్ధి చేయలేక పోయారని, ఏనాడు ప్రజలకు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు అందించలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని తెలియజేశారు. మా జిల్లా మంత్రులు ప్రజల్లో నుంచి వచ్చిన వారని నీవు తండ్రి పేరు చెప్పుకొని నాయకుడయ్యావని దుయ్యబట్టారు. మా జిల్లా మంత్రులు, ముఖ్యమంత్రి పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు.వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. మా జిల్లా మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే తిరిగి జిల్లాలో ఒక్క సీటు కూడా రాదనే ఉద్దేశంతో కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. మీ అహంకార పొగరు మాటలకే ప్రజలు మీకు బుద్ధి చెప్పారని, బిఆర్ఎస్ పార్టీ భూ స్థాపితం కావడం ఖాయమని హెచ్చరించారు.

# సచివాలయం ముట్టడికి జర్నలిస్టుల యత్నం

- అడ్డుకున్న పోలీసులు
- గన్ పార్కు వద్ద అరెస్టులు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా,తమ డిమాండ్ల సాధనకై గురువారం జర్నలిస్టులు "ఛలో హైదరాబాద్"కార్యక్రమం నిర్వహించారు. గన్ పార్క్ నుంచి సచివాలయం ముట్టడికి బయలుదేరిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో హైదరాబాద్" పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి తరలివచ్చిన జర్నలిస్టుల గన్ పార్క్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలు పెట్టి నివాళులర్పించారు.అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పన్నెండేళ్ళుగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు వివక్ష చూపుతున్నారని విమర్శించారు.తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన జర్నలిస్టులను పాలకులు చిన్న చూపు చూడడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మొండి చేయి చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణలో అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ ఇవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని,ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇవ్వాలని, గ్రేటర్ హైదరాబాద్ తో సహా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో రెగ్యులారిటీ ఉన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని,జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఉచిత విద్యను అందించాలని,కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి జర్నలిస్టుకు ఉచిత బీమా పథకం ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు పెన్షన్లు ఇవ్వాలని,జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూ.100 కోట్లు కేటాయించాలని,జర్నలిస్టుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన అనేక మంది జర్నలిస్టులు పాల్గొని ప్లకార్డులతో నినదించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించగా పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని పంజాగుట్ట పోలీస్ స్టేషన్,ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం నెరవేర్చకపోతే రాబోయే కాలంలో గత ప్రభుత్వాని పట్టిన గతే ఈ ప్రజా ప్రభుత్వానికీ పడుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు బండి విజయ్ కుమార్, యాదగిరి, కుడితాడు బాపురావు, తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిర్రా శ్రీనివాస్, దామెర జగదీశ్వర్ గుప్తా,కే.పాండురంగారావు,పద్మనాభరావు,సామ్రాట్ గుప్తా,హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవి కుమార్, కో-కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్, సంతోష్ కుమార్,ఎం.రవి కుమార్, సుభాష్, రేగటి వెంకన్న, ఖమ్మం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్,మహబూబ్ నగర్ జిల్లా కార్యాధ్యక్షుడు గండీటి నర్సింహా,కార్యదర్శి గోపాల్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మధు,సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి జానయ్య, ముషం హరిప్రసాద్,వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, పాలడుగు సురేందర్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దూమర్ల బాస్కర్,రంగారెడ్డి జిల్లా నాయకులు అశోక్ కుమార్ గౌడ్, పర్వతాలు, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం,గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు

- ఖమ్మం అర్బన్ పోలీసులు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నేరాల నియంత్రణ, భద్రతా చర్యల్లో భాగంగా ఖానాపురం హవెలి ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.గుర్తింపు పత్రాలు రిజిస్టర్ ఎంట్రీలు, సీసీటీవీ కెమెరాల పనితీరు, చెక్-ఇన్,చెక్-అవుట్ సమయాలను క్షుణ్ణంగా పరిశీలించారు.లాడ్జీ యాజమాన్యం గెస్టల నుండి ఒరిజినల్ గుర్తింపు కార్డులను పరిశీలించి, వాటి జిరాక్స్‌లను భద్రపరచాలన్నారు.సరైన గుర్తింపు లేకుండా ఎవరికీ గదులు కేటాయించకూడదన్నారు. హోటల్ ప్రవేశ ద్వారాలు, ఎగ్జిట్ గేట్లు, మరియు రిసెప్షన్ ప్రాంతాలలో హెచ్‌డీ సీసీటీవీ కెమెరాలు 24/7 పనిచేసేలా చూడటం యాజమాన్యం బాధ్యతని అన్నారు. లాడ్జీలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు లేదా అసాధారణ కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే, యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సరైన రికార్డులు నిర్వహించని మరియు భద్రతా ప్రమాణాలను పాటించని లాడ్జీల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.బాల్లెపల్లి గణేష్ టౌన్ షిప్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.

## ప్రతీ పేదవాడికి పీఎస్ఆర్ ట్రస్టు భరోసా



**నేలకొండపల్లి, జూన్ 18 ప్రజాజ్యోతి :** ప్రతీ పేదవాడి కుటుంబానికి పీఎస్ఆర్ ట్రస్టు భరోసా గా నిలుస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్టు నుంచి రూ. 10 వేల చొప్పున గురువారం అందించారు. మృతుల కుటుంబాలను సందర్శించి...కుటుంబ సభ్యులను ఓదార్చి...ట్రస్టు ఆర్ధిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రాజకీయాలకు అతీతంగా మృతుల కుటుంబాలకు ఆర్ధిక సహాయం ను అందిస్తున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఆర్ధిక సహాయం ను అందిస్తాన్నారని అన్నారు. వారికి మంత్రి అండగా నిలుస్తారని అన్నారు. కోనాయిగూడెం లో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, నాయకులు పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్, చెరుకుపల్లి ఉపేందర్, ఆనం వెంకటరెడ్డి, తిగుళ్ల భవాని, వడ్లమూడి నర్సయ్య, మందడి నాగశ్రీను, వుల్లోజి ప్రభుదాసు, కర్ల ఆశోక్, బోయిన కొండలు, అప్పారావు, వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు: పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చూడడంతో పాటు నకిలీ విత్తనాలు,పురుగుమందుల విక్రయాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, విక్రయాల రికార్డులు,స్టాక్ వివరాలు,లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు,ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు.అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు,తయారీ తేదీలు,గడువు తేదీలు,కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు.రైతులను మోసం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. నకిలీ విత్తనాలు,నకిలీ ఎరువులు లేదా నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అవసరమైతే కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు చేపట్టేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.రైతులు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువుల గురించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.సత్తుపల్లి,వైరా,తల్లాడ,చింతకాని,కామేపల్లి,తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో తనిఖీలు నిర్వహించారు.

## రెక్కీ నిర్వహించి...రూ. లక్ష కొట్టేశారు...!

- బంగారం తాకట్టు పెట్టి... బ్యాంకు నుంచి డ్రా చేసిన రైతు
- చాకచాక్యంగా చోరి చేసిన దుండగులు.



**నేలకొండపల్లి, జూన్ 18 ప్రజా జ్యోతి :** బ్యాంకు వద్ద ఓ రైతు వ్యవసాయ సాగు పనుల నిమ్మిత్తం బంగారం తాకట్టు పెట్టి..బ్యాంకు నుంచి నిధులు డ్రా చేస్తున్న సమయంలో కాచుకుని కూర్చున్న దుండగులు రెక్కీ నిర్వహించి..చాకచాక్యంగా లక్ష రూపాయలు కొట్టేశారు.. బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి గ్రామానికి చెందిన కాసాని . తిరపయ్య వ్యవసాయం సాగు పెట్టుబడుల కోసం ఓ బ్యాంక్ లో బంగారం తాకట్టు పెట్టి రూ. 1 లక్ష రుణం తీసుకున్నారు. వాటినిగురువారం విత్తనాలు కొనుగోలు చేసుకుని పోదామని రైతు బ్యాంకు నుంచి లక్ష డ్రా చేశాడు. అప్పటి వరకు కాచుకుని ఉన్న దుండుగులు రెక్కీ నిర్వహించారు. ఆయన ను కనిపెట్టుకుని తిరుగుతున్నారు. బ్యాంకు నుంచి రైతు ఓ కిరాణం దుకాణం వద్ద కు వెళ్లాడు..లక్ష నగదు ఉన్న సంచి ని తన మోపెడ్ బైక్ కు తగిలించి వెళ్లాడు. అంతే వచ్చే సరికి ఇరువురు బైక్ వారిదే అన్నట్లుగా చాకచాక్యంగా లక్ష నగదు ను కొట్టేశారు. దుకాణం నుంచి వచ్చి చూసుకునే సరికి నగదు మాయం. దీంతో బాధిత రైతు బోరు న విలపించాడు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా..దుకాణం వద్ద ఉన్న సీ సీ కెమెరా లను పరిశీలించారు. ఇరువురు నగదు చోరీ చేసే దృశ్యాలు గుర్తించారు. దుండగుల కోసం స్థానిక పోలీసులు గాలించారుబాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎరువులు, విత్తనాల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

- నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు





**సత్తుపల్లి జూన్18(ప్రజా జ్యోతి )** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అం దేలా చూడడంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను అరికట్టేందుకు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో సత్తుపల్లి పట్టణంలో గురువారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సత్తుపల్లి ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి, వ్యవసాయ శాఖ ఇంచార్జి ఏవో సుజాత ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను, నవతా ట్రాన్స్పోర్ట్ ను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, ని ల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులను మోసం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు లేదా నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు చేపట్టేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.రైతు లు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువుల గురించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచా రం అందించాలని కోరారు.

# కేటీఆర్ తీరు మార్చుకో లేకుంటే తగిన బుద్ధి చెబుతాం

- కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు



**నేలకొండపల్లి , జూన్ 18 ప్రజాజ్యోతి:** రాష్ట్ర మంత్రులు పై కేటీఆర్ తప్పుడు ఆరోపణలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ....ఆయన మాట్లాడుతూ.... పదేళ్లలో ఏనాడు కూడా ఒక్క ఇల్లు కూడా కట్టివలేని అసమర్ధ టిఆర్ఎస్ అన్నారు. కాంగ్రెస్ అధికారంకు వచ్చిన తర్వాత లక్షల ఇల్లు కట్టిస్తుంటే తట్టుకోలేక అసత్య ప్రచారం చేస్తుందని ఆరోపించారు. కేటీఆర్ వ్యాఖ్యలు ప్రజలు చీదరించుకునే విధంగా ఉన్నాయన్నరు.. ముగ్గురు మంత్రులు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. అభివృద్ధిపై కేటీఆర్ కి చిత్త శుద్ధి ఉంటే గ్రామాల్లో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. ఇదే ధోరణి అవలంబిస్తే వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా రాదని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు కళ్ళుండి చూడలేని కబోదిలేక మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ నిధిలే కాకుండా తన సొంతంగా ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలుస్తున్నారని అన్నారు. ఇకనైనా కేటీఆర్ తప్పుడు ప్రచారం మానుకోని రాష్ట్ర ప్రజలకు మంచి జరిగేలా కోరుకోవాలని అలాంటి బుద్ధిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# ఖబర్దార్ కేటీఆర్ ఖమ్మం గడ్డపై నీ జిమ్మిక్కులు నడవవు

- రాష్ట్ర మంత్రులపై బురదజల్లే ప్రయత్నాలు మానుకో
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రాష్ట్ర మంత్రులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్ పాలేరు సభ వేదికగా చేసిన ఆరోపణలు ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. కేటీఆర్ వ్యాఖ్యలపై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, ఓ కేటీర్ పాడిందే పాడరా పాచి పండ్ల దాసరా అన్నట్టు అవే అబద్ధాలను పదే పదే చెబితే నిజాలు మారవు, అంటూ మండిపడ్డారు. తెలంగాణ యాసలో మాట్లాడితే పదేళ్ల మీ అవినీతి, అక్రమాలను ప్రజలు మరిచిపోతారని భావించడం భ్రమేనని స్పష్టం చేశారు. మట్టి గుట్టలకు, రోడ్లకు రైతుబంధు నిధులు మళ్లించింది మీరు కాదా అమెరికాలోని ప్రవాస భారతీయుల వందల ఎకరాల భూములకు రైతుబంధు చెల్లించింది మీ ప్రభుత్వమే కాదా అంటూ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నల వర్షం కురిపించారు.స్కీముల పేరుతో స్కాములు చేసి లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టింది, ధరణి పేరుతో వేల ఎకరాల భూములపై దందాలు నడిపింది బీఆర్ఎస్ పాలనేనని ఆరోపించారు.మాటల గారడీలో పీహెచ్డీ చేసి ఉండొచ్చు... కానీ ప్రజల జ్ఞాపక శక్తిని తక్కువ అంచనా వేయొద్దు నాయనా,అంటూ కేటీఆర్పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలన ఆర్థిక విధ్వంసానికి ప్రతీకగా నిలిచిందని,ఆ పాపాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ముగ్గురు మంత్రులు జిల్లాలో ప్రజల మధ్య తిరుగుతూ నిరంతరం సమస్యలు పరిష్కరిస్తున్న నాయకులని సత్య నారాయణ గౌడ్ పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ప్రజాదర్బార్ల ద్వారా వేలాది సమస్యలకు పరిష్కారం చూపుతున్నారని, పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు.పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్న సేవా భావాన్ని చూసి ఓర్వలేకే కేటీఆర్ విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. గ్రామ స్థాయి నుంచి ప్రతి పల్లెలో జరుగుతున్న అభివృద్ధి పనులే కేటీఆర్ విమర్శలకు సమాధానమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందనే కలలు రాత్రిళ్లు నిద్రపోయేటప్పుడు మాత్రమే కనండి నాయనా తెలంగాణ ప్రజలు ఇప్పటికే మీకు తీర్పు చెప్పారు, అంటూ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.తెలంగాణ సెంటిమెంట్ను మళ్లీ అడ్డుపెట్టి రాజకీయం చేయాలన్న కేటీఆర్ ఆశలు ఎప్పటికీ నెరవేరవని స్పష్టం చేశారు. మా త్రిమూర్తుల ఇలాఖా అయిన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు వచ్చి అడ్డగోలు ప్రసంగాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. చూసుకో కాచుకో నీ రాజకీయ జిమ్మిక్కులు ఇక్కడ నడవవు ఖబర్దార్ కేటీఆర్,అంటూ తీవ్ర హెచ్చరిక జారీ చేశారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- ప్రతిపక్ష విమర్శలు ఓర్వలేక చేస్తున్నవే
- గోళ్లపాడులో కాంగ్రెస్ పార్టీ విలేకరుల సమావేశం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీలు నిరాధార విమర్శలకు దిగుతున్నాయని ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట వీరభద్రం అన్నారు. గోళ్లపాడులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... రాష్ట్ర ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజకీయ లబ్ధి కోసం కొందరు నేతలు విమర్శలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అన్ని వర్గాలకు మేలు చేస్తున్నాయని చెప్పారు. ప్రతిపక్షాలు విమర్శలకే పరిమితం కాకుండా నిర్మాణాత్మక సూచనలు చేస్తే ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని సూచించారు.

**››› పాలేరులో మళ్లీ కాంగ్రెస్ జెండానే ఎగురుతుంది...**

పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు మరింత బలపడుతోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మద్ది వీరారెడ్డి మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో గతంలో కంటే భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో లభించిన భారీ మెజార్టీని మించి ఈసారి మరింత ప్రజాభిమానంతో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించే పరిస్థితులు ఉన్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ పార్టీకి బలమని తెలిపారు. ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తులో కూడా ప్రజల మద్దతు లభించే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం వైపే నిలుస్తున్నారని, పాలేరులో మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు.

**››› పొంగులేటిపై విమర్శలు మానాలి.. ప్రజలే సమాధానం చెబుతారు**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై కొందరు నేతలు చేస్తున్న విమర్శలు రాజకీయ ప్రయోజనాల కోసమేనని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్నవారు రాష్ట్రానికి, ప్రజలకు ఏమి చేశారో ప్రజలకు బాగా తెలుసని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని, అందుకే ప్రత్యర్థి పార్టీలకు ప్రజాదరణ తగ్గుతోందని పేర్కొన్నారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించడం కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యమని తెలిపారు. గత ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కంటే ఈసారి మరింత అధిక మెజార్టీ సాధించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయని చెప్పారు. ప్రజల మద్దతు కాంగ్రెస్కే ఉందని, రానున్న ఎన్నికల్లో కూడా అదే ఫలితం పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లింగ శ్రీనివాసరావు, చింతపల్లి మాజీ సర్పంచ్ ముత్యం కృష్ణారావు, గనిగంటి సురేష్, రుద్ర ఉపేందర్, శ్యామల రామ్ రెడ్డి, గంగిరెడ్డి, కొండం మధు, వెల్దుర్తి నారాయణ, సోషల్ మీడియా బద్రి సాయి పాల్గొన్నారు.

# రైతుల కోసం బోరు ఏర్పాటు

- ప్రారంభించిన మధిర సి ఐ దొంగరి మధు

**బోనకల్, జూన్ 18(ప్రజా జ్యోతి):** పొలాల్లో పనిచేసుకునే రైతుల సౌకర్యార్థం కొరకు ఏర్పాటు చేసిన తాగునీటి బోరును మధిర సీఐ దొంగరి మధు గురువారం ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన ఆళ్లపాడు, నారాయణపురం, కలకోట గ్రామాల కు సంబంధించిన రోడ్డు కూడలిలో ఆళ్లపాడు గ్రామానికి చెందిన బెజవాడ నాగరాజు ఆయన తల్లిదండ్రులు బెజవాడ వెంకటేశ్వర్లు అక్కమ్మల జ్ఞాపకార్థంగా బోరు నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించగా సామాజిక కార్యకర్త టిడిపి నాయకుడు మరియు బరకయ్య ఆధ్వర్యంలో బోరు ఏర్పాటు చేశారు. అనంతరం మధిర సీఐ మధు మాట్లాడుతూ... రైతులు, రైతు కూలీలు ఈ పరిసర ప్రాంతాల శ్రమజీవుల కోసం దాహార్తిని తీర్చే తాగునీటి బోరు ఏర్పాటు చేయడం పట్ల నాగరాజు బరకయ్య లను ఆయన అభినందించారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతు పాత్ర పోషించి సమాజానికి మేలు చేయాలని అన్నారు. గ్రామ సంక్షేమం కోసం కార్యక్రమాలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బెజవాడ నాగరాజు, బోనకల్ ఎస్సై మాచినేని రవి, కాంగ్రెస్ నాయకులు బుంగ రాములు, కందుల పాపారావు, వార్డు మెంబర్ రోశయ్య రైతులు పాల్గొన్నారు.



# మూతబడిన పాఠశాల పున ప్రారంభం

- పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి
- గార్లపాడు గ్రామ సర్పంచ్ టి. లక్ష్మీనారాయణ



**బోనకల్ జూన్ 18 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మూతబడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తిరిగి గురువారం పున ప్రారంభమైంది. గత కొంతకాలంగా ఆ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య తగ్గుతూ రాగా ఈ పాఠశాలను మూసివేశారు. అయితే ఈ సంవత్సరం గ్రామంలో పాఠశాల యొక్క ప్రాముఖ్యతను గుర్తించిన గ్రామ ప్రజలు వారి గ్రామానికి పాఠశాల కావాలని నిర్ణయించుకొన్నారు. పాఠశాల ఆవశ్యకతను గుర్తించిన గ్రామ సర్పంచ్ టి లక్ష్మినారాయణ , గ్రామ కార్యదర్శి సమత, గ్రామ ప్రజలతో ముఖాముఖి సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సమావేశ ఏర్పాటు లో క్రై (చైల్డ్ రైట్స్ అండ్ యు) సంస్థ ప్రతినిధులు గ్రామస్థాయిలో కమ్యూనిటీ సభ్యులతో జరిపే మీటింగ్ లలో, గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ మీటింగ్, గ్రామసభలలో గ్రామంలో ఉన్న పిల్లల కొరకు ప్రాథమిక పాఠశాల కావాలని నిర్ణయించుకున్నారు. దీని తోపాటుగా ప్రాథమిక పాఠశాలకు అర్హత కలిగిన పిల్లల కొరకు గ్రామంలో ప్రతి కుటుంబానికి వెళ్లి సర్వే చేసి ఆ కుటుంబ సభ్యులతో ప్రభుత్వ పాఠశాలలో అందే సౌకర్యాలను క్రై సంస్థ ప్రతినిధులు వారికి వివరించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి అదేవిధంగా గ్రామస్తుల సహకారంతో గురువారం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాల ప్రారంభం రోజే పదిమంది పిల్లలు హాజరయ్యారు. అదేవిధంగా కొన్ని రోజులలో ఇంకొక ఐదుగురు పిల్లలు చేరుటకు సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామ సర్పంచి టి. లక్ష్మినారాయణ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల బలోపేతం గురించి తెలియజేస్తూ మన ఊరు బడిని మనమే కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలని, దాని కొరకు పంచాయతీ నుంచి వారి యొక్క పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ పాఠశాల ఏర్పాటులో సహకరించిన మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య కు, ఇతర శాఖల అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజారావు, గ్రా మ కార్యదర్శి సమత ఉపాధ్యాయులు అనిత,అరుణ క్రై సంస్థ ప్రతినిధులు ముత్తారపు కరుణ, షేక్ లాల్ బి తదితరులు పాల్గొన్నారు.

## విత్తన ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ పోలీస్ అధికారులు తనిఖీలు



**చింతకాని జూన్ 18 ప్రజాజ్యోతి :** ఖరీఫ్ సీజన్ ముంగిట రైతులను మోసం చేస్తున్న నకిలీ విత్తన మాఫియాపై పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు ఉమ్మడిగా చింతకాని లోని విత్తన, ఎరువులు దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా సిఐ వెంకట ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడి వాణిశ్రీ,ఏవో మానస, చింతకాని ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు.

## ఆశాజ్యోతి ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయం

- సర్పంచ్ రాయబారపు పుల్లారావు



**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరికీ ఆశాజ్యోతి ఫౌండేషన్ నిర్వాహకులు ఉచితంగా స్కూల్ బ్యాగులు నోట్ బుక్స్ గ్రామ సర్పంచ్ రాయబారపు పుల్లారావు చేతుల మీదుగా గురువారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు అండగా ఆశాజ్యోతి ఫౌండేషన్ వారు నిలుస్తూ విద్యార్థులకు అవసరమైన స్కూల్ బ్యాగులు నోట్ బుక్స్ అందించటం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రత్యేక బాధ్యతతో మధిర ప్రాంతానికి స్కూల్ బ్యాగులు నోటుబుక్స్ అందేలా కృషి చేస్తున్న పెద్దలు కోనా మోహన్ రావు, తనికెళ్ల ఉపాధ్యాయులు వాసిరెడ్డి రామ్మోహన్ రావు లకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ రాయబారపు పుల్లారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూతనందిస్తున్న ఆశాజ్యోతి ఫౌండేషన్ వారికి ఆ సంస్థ మధిర ప్రాంత బాధ్యులు సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షులు కోనా మోహన్ రావు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు వాసిరెడ్డి రామ్మోహన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఆశాజ్యోతి ఫౌండేషన్ బాధ్యులు కోనా మోహన్ రావు మాట్లాడుతూ దాతలు దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకొని సుశిక్షితులైన ఉపాధ్యాయుల సహకారంతో చిన్నారులంతా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొట్టె వెంకట్రావమ్మ విశ్రాంత ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, షేక్ ఇబ్రహీం, పాఠశాల ఉపాధ్యాయులు కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చౌడవరపు సునీత, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, బొగ్గుల శ్రీనివాసరెడ్డి లావణ్య కుమార్ పగిడిపల్లి సార్ ఊటుకూరి రామరత్నం కార్యాలయ సేవకుడు షేక్ నాగూర్, ప్రాథమిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లంకా నాగేశ్వరరావు,యక్కిటిల కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వెంకటాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెల్లంకి నాగరాజు, గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.అనంతరం ఎర్రుపాలెం మండల కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కర్ణాటి సుధాకర్ రెడ్డి రూ. 2,000 విలువైన పలకలు, బలపాలు, పెన్సిళ్లు, స్వీట్లు తదితర విద్యా సామగ్రిని నూతన విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యాభ్యాసం ప్రారంభిస్తున్న చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస రెడ్డి, సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ది వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు వేముల వెంకటేశ్వరరావు, కుంపటి శ్రీను, నవశకం నిర్వాహకులు మేకల రమేష్ విద్యార్థులను అభినందించి, విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు ఆర్. రామారావు, పారిశుధ్య కార్మికురాలు గౌర్రాజు లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**చింతకాని జూన్ 18 ప్రజాజ్యోతి :** మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలి వెంకన్న – సీత దంపతుల కుమార్తె నిశ్చితార్థ వేడుక కుటుంబ సభ్యులు,బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఈ శుభకార్యానికి చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,పునాటి కృష్ణారావు,ఎస్.కె. సిద్దయ్య, కృష్ణ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మొగిలి వెంకన్న కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ,నిశ్చితార్థం చేసుకున్న జంట సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ఆరు పాఠశాలలు...267 దరఖాస్తులు త్రీమేన్ కమిటి దరఖాస్తుల పరిశీలన



**నేలకొండపల్లి, జూన్ 18 ప్రజా జ్యోతి :** పూర్వ ప్రాథమిక విద్య కోసం మండలంలో ఆరు పాఠశాల లను ఎంపిక చేశారు. వాటిలో పని చేసేందుకు అవసరమైన ఇన్స్ట్రక్టర్స్, ఆయా ల ఎంపిక కోసం దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల కు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో త్రీమేన్ కమిటి యం.యర్రయ్య (ఎంపీడీఓ), పి.రాంప్రసాద్ (తహశీల్దార్), బీ.చలపతిరావు (యంఈవో) లు దరఖాస్తు లను పరిశీలించారు. అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. సర్టిఫికేట్ల ను పరిశీలించారు. మండలం లోని రాయగూడెం, భైరవునిపల్లి, నాచేపల్లి, సింగారెడ్డిపాలెం, చెరువుమాధారం, పైనంపల్లి పాఠశాల లకు టీచర్లు. ఆయా లు కలిపి మొత్తం 267 మంది దరఖాస్తులు చేశారు. వీరి ఇంటర్వ్యూ రాత్రి వరకు"కొనసాగింది. త్రీమేన్ కమిటి పూర్తి స్థాయిలో స్క్రీనింగ్ అనంతరం జాబితా ను ఆర్డీవో కు పంపించనున్నట్లు కమిటి ప్రతినిధులు తెలిపారు. ఇంటర్వ్యూ కోసం వచ్చిన వారి తో కార్యాలయం సందడి గా మారింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**కారేపల్లి, జూన్18, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుండ్ల జగన్నాథం–స్వరూపా దంపతుల కుమారుడు ఉపేందర్– సౌజన్య వివాహ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు వైరా ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూర రాంబాబు, సీతారామపురం సర్పంచ్ మూడు కిషోర్, సొసైటీ చైర్మన్ దుగ్గిన్నెని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ వీర ప్రతాప్, సర్పంచ్ బాణోత్ హిరాలాల్, బానోతు దేవల నాయకు, పెద్దపైన ఉమాశంకర్, నాయకులు గుడిపూడి తిరుమల రావు, నాగండ్ల జగన్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను దీవించారు.



## ఎర్రుపాలెంలో ఘనంగా తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్కే సుభానీ ఆధ్వర్యంలో మండల కేంద్రం ఎర్రుపాలెంలో తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చలసాని విష్ణుమూర్తి పార్టీ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రతిపాదించిన పాంచజన్యం అనే ఐదు ప్రధాన అస్త్రాలు తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి, సామాజిక తెలంగాణ స్థాపనకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ లక్ష్యాల సాధన కోసం ప్రతి తెలంగాణవాది కల్వకుంట్ల కవిత నాయకత్వంలో ముందుకు రావాలని, తెలంగాణ ప్రజల ఆశీస్సులు, సహకారం పార్టీకి అందించాలని కోరారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ అబ్జర్వర్ అనిత చౌదరి, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు బానోత్ కిషన్ నాయక్, గుంటి సుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వనం నాగేంద్ర కుమార్, మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి పగిడిపల్లి వినోద్, మధిర మండల బాధ్యులు కూరపాటి సురేష్, బోనకల్ మండల బాధ్యులు పులిమంతుల ప్రభు, నవీన్, ఖాదర్ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కల్లూరు లో ఇన్ స్ట్రక్టర్ ఆయా పోస్టులకు పోటెత్తిన దరఖాస్తులు

- అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత ఇంటర్వ్యూకు హాజరు



**కల్లూరు, జూన్ 18: ప్రజాజ్యోతి** కల్లూరు మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇన్ స్ట్రక్టర్, మరియు ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి పి. నివేదిత ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు నిరుద్యోగుల నుంచి విశేష స్పందనతో బీటెక్, ఎంటెక్, ఎంఎస్సీ, బీఈడీ, ఎంబీఏ, వంటి ఉన్నత విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు సైతం ఈ పోస్టుల కోసం ఇంటర్వ్యూలకు హాజరవడం నిరుద్యోగ సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. ఒకప్పుడు 10వ తరగతి, ఇంటర్ అర్హతతో భర్తీ అయ్యే ఈ పోస్టులకు ఇప్పుడు పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారు పోటీ పడు తుండటం విద్యావంతులైన నిరుద్యోగుల దుస్థితిని తెలియజేస్తోంది. ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో ఉన్నత చదువులు చదివిన యువత సైతం కనీస వేతనంతో కూడిన ఇన్ స్ట్రక్టర్, ఆయా ఉద్యోగాలకు మొగ్గు చూపుతున్నారని స్థానికుల అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మేశ్వరరావు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ నివేదిత, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన జేపీఎం క్రికెట్ లీగ్



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి** ప్రపంచంలోనే అత్యున్నతమైన అత్యంత ప్రజాదరణ పొందిన క్రికెట్ లీగ్ ఐపీఎల్ దానిని నమోనాగా మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో మూడు రోజులపాటు నిర్వహించిన గ్రామస్థాయి క్రికెట్ లీగ్ గురువారం నాడు ముగిసింది ఈ టోర్నమెంట్లో మొత్తం నాలుగు ఫ్రాంచైజీ లు వారి యొక్క టీమ్ తో టోర్నమెంట్లో పాల్గొనగా మొదటి బహుమతిని ఆర్ వి రాయల్ కింగ్స్ తోట కృష్ణశంకర్ గెలుపొందారు రెండవ బహుమతిగా ఎస్ వి ఎస్ గ్లాడియేటర్స్ బూసిపోగు సురేష్ గెలుపొందారు మూడో బహుమతిగా ఎస్ వి ఎస్ వారియర్స్ కృష్ణారెడ్డి నాలుగో బహుమతిగా ఎస్ వి కె రాయల్స్ వెంకీ టీం గెలుపొందడం జరిగింది ఈ టోర్నమెంట్ అద్భుతంగా నడిపించిన భూక్య గోపీనాయక్ భూక్య మహేష్‌ను గ్రామ పెద్దలు క్రీడాకారులు అభినందించారు.

# విద్యుత్ అంతరాయాల పునరుద్ధరణకు విద్యుత్ శాఖ యుద్ధ ప్రాతిపదికన చర్యలు - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- బుధవారం వర్షానికి పడిపోయిన కరెంట్ స్థంబాలకు పూర్తిస్థాయి మరమ్మత్తులు
- విద్యుత్ సమస్యల కోసం 24 గంటల టోల్ ఫ్రీ నంబర్ 1912కు సమాచారం ఇవ్వాలి







**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** జిల్లాలో ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలు, బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపుల ప్రభావంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సాధ్యమైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ లైన్ల ద్వారా విద్యుత్ అందించే చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి పర్యవేక్షణలో విద్యుత్ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారు. రోజువారీగా వీచే బలమైన గాలులు, దుమ్ము తుఫాన్లు, అకాల వర్షాల కారణంగా విద్యుత్ లైన్లు తెగిపోవడం, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు దిమ్మలపై నుంచి కింద పడిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ ఘటనలు రాత్రి సమయంలో ఎక్కువగా సంభవించడం వల్ల మరమ్మతు పనుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ, విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతరం శ్రమిస్తూ విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు కృషి చేస్తున్నారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సూచనలతో బుధవారం రాత్రి వర్షాలు, ప్రతికూల వాతావరణం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాల ప్రభావంతో ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా కొత్తగూడెం–అల్లీపురం రోడ్, దంసలాపురం కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే స్పందించి దెబ్బతిన్న స్తంభాలు, లైన్ల మరమ్మతు పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వ్యవసాయ బావులకు సంబంధించిన విద్యుత్ లైన్లు పొలాల్లో ఉండటం వల్ల రాత్రి సమయంలో మరమ్మతు పనులు చేపట్టడం భద్రతాపరంగా సాధ్యం కాని సందర్భాలు ఉంటాయని అధికారులు తెలిపారు. అలాంటి ప్రాంతాల్లో మరుసటి రోజు ఉదయం ప్రత్యేక బృందాలతో పనులు నిర్వహించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. తెగిపోయిన విద్యుత్ తీగలు, కూలిపోయిన విద్యుత్ స్తంభాలు లేదా దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లు కనిపించిన పుడు వాటికి దూరంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని తాకరాదని హెచ్చరించారు. ఇటువంటి ఘటనలను వెంటనే సంబంధిత సెక్షన్ అధికారి, సమీప సబ్‌స్టేషన్ లేదా విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యుత్‌కు సంబంధించిన ఏవైనా ఫిర్యాదులు, అత్యవసర పరిస్థితులు లేదా సేవలకు సంబంధించిన సమస్యల కోసం 24 గంటల పాటు అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నంబర్ 1912ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు జిల్లా యంత్రాంగం మరియు విద్యుత్ శాఖ సమన్వయంతో పనిచేస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.

## నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూన్18(ప్రజా జ్యోతి)** నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పాకల గూడెం గ్రామపంచాయతీలో గల సత్యనారాయణపురం ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లును, నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం కోసం ఆమెను ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్మాణం పూర్తయిన ఇంటిని ఆమె ప్రారంభించి, యజమానులైన గుజ్జుల సుజాత, రాంబాబులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, ఒక కుటుంబానికి ఇంటి నిర్మాణం పూర్తయితే సొంత ఇంటి కల ఆ ఆనందమే వేరుగా ఉంటుందని, ప్రతి ఒక్కరు పార్టీ అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థితిలో ఉండాలని కోరారు. అనంతరం అంగన్వాడి సెంటర్ పరిశీలించి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, ఫుడ్ మంచిగా అందిస్తున్నారా, అనేదానిపై పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ సునీత, ఉప సర్పంచ్ మాధవరావు, కాంగ్రెస్ నాయకులు మలిశెట్టి శ్రీనివాసరావు, సుభాని, అప్పారావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు యశోద, కుమారి, త్రివేణి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## సత్తుపల్లి సింగరేణిలో సబ్-కలెక్టర్ తనిఖీలు

- బొగ్గు నిర్వాహణ భద్రత పై సమీక్ష



**కల్లూరు, జూన్ 18: ప్రజా జ్యోతి** కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ గురువారం సత్తుపల్లి ప్రాంతంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్) పరిధిలో గల సిలో బంకర్, బొగ్గు నిర్వాహణ వ్యవస్థలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బొగ్గు లోడింగ్, నిల్వ, రవాణా ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సిలో బంకర్ నిర్వహణ, భద్రత ప్రమాణాలు, కార్యనిర్వహణ తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

- కాలుష్య నియంత్రణపై ప్రత్యేక దృష్టి

బొగ్గు ధూళి వ్యాప్తి, వాయు కాలుష్యం నివారణకు చేపట్టిన చర్యలను సబ్ కలెక్టర్ క్షుణంగా పరిశీలించారు. నీటి స్ప్రింక్లర్ వ్యవస్థలు, డస్ట్ సప్రెషన్ ఏర్పాట్లు, గ్రీన్ బెల్ట్ అభివృద్ధి పనుల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర కాలుష్య నివారణ నివారణ మండళ్ళు నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. పరిసర ప్రాంత ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కాలుష్య నివారణ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

- రికార్డుల పరిశీలన

సంబంధిత రికార్డులను పరిశీలించిన అజయ్ యాదవ్, నిర్వాహణలో నాణ్యత, పారదర్శకత, భద్రత ప్రమాణాలు నిరంతరంగా పాటించాలని దిశా నిర్దేశం చేశారు. బొగ్గు నిర్వాహణలో ఎక్కడ నిర్లక్ష్యం వహించవద్దని, ప్రజా ఆరోగ్యానికి, పర్యావరణానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

# రైతు క్షేమమే ప్రభుత్వ ధ్యేయం





- మొక్కజొన్నలు పట్టుబట్టి కొనుగోలు చేయించా
- మాధారంలో పలు అభి వృద్ధి పనులను ప్రారం భించిన ఎమ్మెల్యే



కారేపల్లి, శివుని 18 ప్రజా జ్యోతి: రైతుల క్షేమమే ప్రభుత్వ ద్యేయమని దానిలో భాగంగానే ధాన్యం, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురు వారం సింగరేణి మండలం మాధా రంలో రూ. 35 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ, రూ..10 లక్షలతో చేపట్టే గ్రామసమాఖ్య భవనం పను లను, శంకుస్థాపన, నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్ర వేశాలు సర్పంచ్ అజ్మీర ఉమారాణితో కలిసి ఎమ్మెల్యే నిర్వహించారు. అనం తరం అధికారులతో మండల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈసమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కారేపల్లి మండల రైతుల ప్రయోజనాల కోసం పట్టుబట్టి మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయించానన్నారు. ఈ కేంద్రం ద్వారా 807 మంది రైతులకు చెందిన 49950 క్వింటాళ్లు రూ. 12 కోట్ల విలు వైన మొక్కజొన్న కోనుగోలు చేసిరైతు లకు డబ్బులు బ్యాంకు ఖాతాలలో జమ చేశామన్నారు. సింగరేణి మండలం అప్పాయిగూడెంలో గోదాం ఉండటంతో మండల రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మొక్క జొన్న గోదాం పంపటం డబ్బులు జమ కావటం జరిగిందన్నారు. దానిని దృష్టిలో పెట్టుకోని రూ.20 కోట్లతో గుట్టకిందిగుంపు వద్ద గోదాం నిర్మిం చటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందిస్తున్నామని ఆ లెక్కలు క్షేత్రస్థాయిలో ప్రచారం కావటం లేద న్నారు. ప్రతి ఒక్కరి వద్ది ప్రభుత్వం అభి వృద్ధి లెక్కలు ఉండాలన్నాను. ప్రభుత్వ నుండే కాకుండా సింగరేణి సంస్థ ద్వారా కూడా అభివృద్ధికి కృషి చేస్తు న్నట్లు తెలిపారు. 200 హైమాక్స్ లైట్లు తెప్పించానన్నారు. పోడు రైతులకు బోర్లు, కరెంటు ఇప్పించానన్నారు. బీఆర్ఎస్ పాలనలో గిరిజనులకు ఆర్థికంగా సపోర్టు చేసే ఐటీడీఏ ను అధోగతి పాలు చేశారన్నారని విమ ర్శించారు. ప్రజలు అభివృద్ధిని గమ నించి ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాదారం సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్,సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డీసీసీ ఉపాధ్య క్షులు పగడాల మంజుల, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బానోత్ రాంమ్మూర్తి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు భూక్య రంజిత్ కుమార్, సోసైటీ మాజీ అధ్యక్షులు ఈసాల నాగేశ్వరరావు, పెద్దబోయిన ఉమాశంకర్, తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మల్లెల రవీం ద్రప్రసాద్, ఎంఈవో దుగ్గిరాల జయ రాజు, సూపర్నిటెండెంట్ మల్లెల రమేష్, ఏఈలు వెంకన్న, నరేందర్, రాజశేఖర్, ఆర్ఐలు జగదీష్, అబ్దుల్ అలీ, సర్పంచ్ లు బానోతు హీరాలాల్, మేదరి వీరప్రతాప్, అంగోత్ మత్రు, దరావత్ వెంకటేశ్వర్లు, ఈసం మోతీర స్వామి, పూసం ఎల్లయ్య, బానోత్ పద్మ, బానోత్ రాందాస్, దండు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కలుషితమైన నీటిని విడుదల చేసి ప్రజల ప్రాణాలతో చలగాటం

- సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి గోపాల రావు, దివ్వెల వీరయ్య



**ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి** మధిర నియోజక వర్గంలో వైరా రిజర్వాయర్ నుండి మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరును అందిస్తుంటే ఎరుపాలెం మండలం మామునూరు పేట చెరువులో నీళ్లు ఉన్నవి ఉన్నట్లు ఫిల్టర్ చేయకుండా కలుషితమైన నీటిని మండలంలోని 17 గ్రామాలకు ఎందుకు పంపిణీ చేస్తు న్నారో చెప్పాలని అధికార పార్టీ నాయకుల స్వార్థం సంపాదన కోసం చచ్చిన కప్పలు చేపలు బల్లులు పాసితో కూడిన మురికి దుర్వాసన కలిగిన నీరు సరఫరా చేస్తుంటే అధికారులు కళ్ళు మూసుకొని నిద్రపోతున్నారని సిపిఎం పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి మడుపల్లి గోపాలరావు ప్రశ్నించారు.మండల పరిధిలోని మామునూరు పేట చెరువు వద్ద నిర్మించిన నీటిని శుద్ధి చేసే ఫిల్టర్ పంప్ హౌస్ ను సిపిఎం పార్టీ బృందం పరిశీలించారు.ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీళ్లను సరఫరా చేయాలని ధర్నా చేసినా ప్రజా ప్రతిని ధులు, అధికారులలో మార్పు రాలేదని విమర్శించారు. జిల్లా మొత్తం మిషన్ భగీ రథ ద్వారా త్రాగునీళ్లు సరఫరా చేస్తుంటే భట్టి నియోజకవర్గమైన ఒక్క ఎరు పాలెం మండలంలో మాత్రమే 17 గ్రామాలకు పేట చెరువు నుండి ఫిల్టర్ చేయని నీటిని ఎందుకు సరఫరా చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకుల లబ్ధి కోసం కాంటాక్ట్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. మిషన్ భగీరథ నీళ్ల పేరుతో పంపిణీ చేస్తున్న ఫిల్టర్ చేయని పేట చెరువు నీళ్ల సర ఫరా అయ్యే పైపులు పగిలిపోయి నీళ్లు రావడం లేదని ప్రజలు తెలిపారన్నారు. కలుషితమైన పేట చెరువు నీళ్లు త్రాగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వర్షాకాలంలో వచ్చే సీజ నల్ వ్యాధుల కంటే కలుషితమైన నీరు త్రాగి ప్రజలు ఎక్కువ అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు.మండలం లో 17 గ్రామాల ప్రజలకు అందిస్తున్న పేట చెరువు నీళ్లు మాకొద్దని ప్రజలు వాపోతున్నారని అన్నారు. వైరా రిజర్వాయర్ నుండి వచ్చే మిషన్ భగీరథ నీళ్లను మాత్రమే అందిం చాలని గ్రామ ప్రజలు కోరుతున్నట్లు తెలిపారు. అధికారులు మొద్దు నిద్రని విడ నాడి పైపులు పగిలిపోయి లీకేజీ అవుతున్న పైపులకు మరమ్మతులు చేసి నీళ్లు కలుషితం కాకుండా స్వచ్ఛమైన మంచినీటిని ప్రజలకు అందించేలాగా అధికా రులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు, గొల్లపూడి కోటేశ్వరరావు, షేక్ లాలా,కన్నెబోయిన శ్రీను, పొట్టేటి వెంకట నారాయణ రెడ్డి,కరీం, సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలా

- గుండు కొట్టించుకుంటే మతి పోతుందా
- ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాష



**చింతకాని జూన్ 18 ప్రజాజ్యోతి :** చింతకాని మండల పరిధిలో నాగులవంచ గ్రామంలోని చింతకాని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు, ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంశం పై ఇరు పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం నడు స్తోంది.గురుకులాల టెండర్లలో ₹2,000 కోట్ల నుండి ₹3,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని ఆధారాలతో ప్రశ్నించిన మాజీ ఐపీఎస్ అధికారి,బిఆ ర్ఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి మేధావి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీకౌంటర్ గా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అభ్యం తరకరంగా ఉన్నాయని, వెంటనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపణలు, కామెంట్స్ వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు. నిరుపేద ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ బిడ్డల నోళ్లు కొట్టి టెండర్లలో వేల కోట్ల అవినీ తికి పాల్పడడమే కాకుండా,ఆ అవినీతిని ప్రశ్నించినందుకు వ్యక్తిత్వ హననం చేస్తూ,రూపూను అవహేళన చేస్తారా ఇది కేవలం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిపై జరిగిన దాడి కాదు తెలంగాణలోని బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులపై జరిగిన దాడి నేటి ప్రెస్ మీట్ ద్వారా చింతకాని మండలం బీఆర్ఎస్ శ్రేణుల డిమాండ్స్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిపై చేసిన వ్యక్తిగత, అహంకారపూరిత వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి బహిరంగ క్షమాపణ చెప్పాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు దర్శ బాలకృష్ణ,పరసగాని ఏడుకొండలు, కొల్లి బాబు,ఐతం ఆదినారాయణ,సంపంగుల వెంకన్న, ముప్పిడి వెంకన్న,పడిసాల తిరుపతి రావు,తదితరులు పాల్గొన్నారు.

## యోగ పై అవగాహన





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** జూన్ 21 న నిర్వహించబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రోటోకాల్ ప్రకారము గురువారం ఉదయం 6:00 గంట లకు ఖమ్మం నగరం లో గల ఆయుష్ మూడు విభాగాలు ఆయుర్వేద,హో మియో, యునాని వైద్యాశాలాలలో పనిచేస్తున్నటువంటి యోగా ఇంస్ట్రక్టర్లు ఎన్ .శ్రీకాంత్,టి .ప్రసన్న, ఎల్ ఝాన్సీ లక్ష్మి, ఎస్ లెనిన్,సంధ్యారాణి ఈ కార్య క్రమాన్ని గొల్లగూడెం రోడ్ పబ్లిక్ పార్క్ నందు నిర్వహించి అక్కడకి వచ్చిన ప్రజలకి యోగా యొక్క ఉపయోగాల గురించి వారికి అవగాహన తెలిపి అదేవి దంగా జూన్ 21 న ఖమ్మం నగరం లో సర్దార్ స్టేడియంలో నిర్వహించే ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమం లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ కూరాకుల వలరాజు, స్థానిక లీడర్ సింహాద్రి యాదవ్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.